సముద్రాధిపత్యము జర్మనీకి సంక్రమింపనీయము

అమెరికను నావల రాకపోకలను శాసించుటకు జర్మనీకి హక్కు లేదు

అమెరికా సం. రా. పార్లమెంటుకు రూజ్వెల్టుగారి సందేశము

"రాబిన్‌మూరు"ను ముంచినందుకు ఆగ్రహం - పరిహారమునుగోరుట

వాషింగటను, జూన్ 20:—

రూజ్వెల్టు అమెరికా సంయుక్తరాష్ట్ర శాసన సభలకు విదేశాంగవ్యవహారములను గురించి ఒక సందేశము పంపుచున్నారని వారి కార్యదర్శి యగు ఎర్లీ గారు వెల్లడించిరి. ఆ సందేశములో విదేశాంగవ్యవహారములకు సంబంధించిన ఏవిషయమును గురించి రూజ్వెల్టుగారు చర్చింతురో ఎర్లీ గారు చెప్పలేదు. కాని సందేశవిషయము అత్యంత ప్రాముఖ్యమైనదనియు, పత్రికలలో బ్రహ్మాండమగు శీర్షికలతో ప్రకటింపబడునని యు చెప్పిరి. అమెరికా సంయుక్త రాష్ట్రములలోని ఇటాలియను కౌన్సులు (ఉపరాయబారుల) కార్యాలయములను రద్దుచేయు సంగతిని గురించి ఆసందేశములో ఏమియు లేదు.

జర్మను చర్యపట్ల అమెరికా వైఖరి

"రాబిన్‌మూరు అను అమెరికను నావను జర్మను జలాంతర్గామి ముంచుట అంతర్జాతీయ సూత్రములకు అత్యంతవిరుద్ధము. సముద్రములపై అమెరికను నావలు నడువనీయకుండ ఆటంకపరచి సముద్రములను వాడుకొను హక్కు తనకు మాత్రమే ఉన్నదని స్థాపించుటకు జర్మనీ చేయుచున్న ప్రయత్నమును, చూపుచున్న దౌష్ట్యమును అమెరికా సంయుక్తరాష్ట్రములు సహించదు." అని రూజ్వెల్టుగారి సందేశము స్పష్టముచేయుచున్నది.

అమెరికా సంయుక్తరాష్ట్రములు తన మిత్రదేశములతో వర్తకము చేసికొనుటకు జర్మనీ అడ్డు తగులుచున్నది. జర్మనుల చేత దొంగదెబ్బగా ముంచబడదని ఏ అమెరికను నావ విషయమునను చెప్పలేములేదు. బ్రిటెను యుద్ధములో నిలువబడుటకై బ్రిటెనుకు మనము ఆయుధ సామగ్రి సప్లయిలు పంపకుండ భయపెట్టనిమిత్తం జర్మనులు రాబిన్‌మూరును ముంచిరి. ఇట్లు బెదరించి భయపెట్టుట జర్మనీ కార్యక్రమములోముఖ్యాంశమైనట్లు కనబడుచున్నది.

బెదిరింపులకు లొంగము

ఇట్టి బెదరింపులకు లొంగినచో, ప్రపంచమంతటిని తన పరిపాలనలోనికి తీసికొని వచ్చుటకు జర్మనీ చేయుచున్న ప్రయత్నమునకు లొంగిపోయిన వారమగుదుము. కాని ఇట్లు లొంగిపోవువారము కాము.

అంతర్జాతీయ సూత్రములకు విరుద్ధము

అమెరికా సంయుక్తరాష్ట్రముల నావలు అంతర్జాతీయ సూత్రములలో తెలుపబడిన నిబంధనలకు లోబడి అన్నిసముద్రములలో విచ్చలవిడిగా సంచరించుటకుగల అధికారమును రాబిన్‌మూరును ముంచుటమూలంగా జర్మనులు భంగపరచిరి. యుద్ధముచేయుచున్న దేశములకుగల హక్కులను పాటించబడవలెనని మాత్రము అంతర్జాతీయ సూత్రములు నిబంధించుచున్నవి. యుద్ధముచేయు దేశములు ఆ సూత్రముల ప్రకారము పొందు హక్కులలో వర్తకనావను బుద్ధిపూర్వకముగా ముంచి దానిలోని ప్రయాణీకులను రక్షణ లేకుండ నడి సముద్రములోనిస్సహాయముగా విడుచు హక్కు కనుపించదు. ప్రయాణికులను నావలో పనిచేయువారును సురక్షిత స్థలములకు చేర్చబడవలెనని గూడ అంతర్జాతీయ సూత్రము కోరుచున్నది. అతి ప్రధానమైన ఈ సూత్రమును పాటించకుండ రాబిన్‌మూరును ముంచుట అంతర్జాతీయ సూత్రములకు కట్టుబడని దురాత్మకులు చేసిన పాతక కృత్యమని చెప్పదగియున్నది. క్రూరమును అసమర్థనీయమును అగు యీ చర్యకు జర్మను ప్రభుత్వము బాధ్యత వహించక తప్పదు,

పరిహార మొసగవలెను

నావలోనివారికి సంప్రాప్తమైన కష్టనష్టములకు తగిన రీతిగా జర్మనుప్రభుత్వము పరిహార మిప్పించవలెనని అమెరికా సంయుక్త రాష్ట్రప్రభుత్వము కోరగలదు.

రాబిన్‌మూరులోని ప్రయాణీకులు సిబ్బంది ఆనావకు సంబంధించిన చిన్నపడవలలో ఎక్కి నడిసముద్రములో రెండు మూడు వారములు గడపిన తర్వాత అదృష్టవశాత్తు మిత్రదేశపునావ కనబడి వారి ప్రాణములు కాపాడెను. లేకున్న వారి కెట్టి రక్షణయు లభించుటకు వీలులేదు. అమానుష కృత్యములనుండి రక్షణ పొందుటకు ప్రతి ప్రాణికి సహజముగా హక్కుగలదని అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వము యొక్క అభిప్రాయము. తాత్కాలికముగా ఎక్కువ బలము సంపాదించుకొన్న ఒక దేశము తన యిచ్చవచ్చినప్పుడు ఇతర దేశముల పట్ల ఆ మానుష కృత్యము లానరించుటకు హక్కు లేదు.

అసలుసంగతి

అచ్చగా ఒక అమెరికను నావను పొరపాటున ముంచుటయైనచో అంతసరకు గొనవలసిన అవసరములేదు. ఇతరదేశములను బెదరించి తనకులొంగునట్లు చేసికొనుటే జర్మనీ తన విదేశాంగవిధానముగా ఏర్పరచుకొని ఆపద్ధతినే విడువకుండ అనుసరించుచున్నది. అందువల్ల రాబిన్‌మూరు నావను ముంచుట గూర్చి మనము చాలా జాగ్రత్తపడవలసియున్నది. భయపెట్టి చెప్పినమాట వినునట్లు చేయుటయే ఈ చర్య యొక్క అంతరంగికోద్దేశ్యము. ఇతర దేశముల స్త్రీపురుషులను బాలురను హింసించుట మూలంగా ఆ దేశములకు బెదరుగదురు జేసి, ప్రపంచము యావత్తును పశుబలముచేత జయించు తన యత్నమున కడ్డురాకుండ అది ఒదిగియుండునట్లు చేయుటకు జర్మను ప్రభుత్వము యూహించుచున్నదని అమెరికా ప్రభుత్వముయొక్క అభిప్రాయము. నేలమీదమారణాస్త్రప్రయోగమునకును, నీటిమీద నావలను ముంచుటకును వేరుకారణ మేదియు అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమునకు కనబడుట లేదు. జర్మనీకి ఈపద్ధతులు క్రొత్తకావు. కాని అమెరికా సంయుక్త రాష్ట్రము లిట్టి చర్యలవల్ల భయపడునని గాని, జర్మనీయొక్క ప్రపంచ సామ్రాజ్యస్థాపన యత్నమునకు లోబడుననిగాని తలచుట మాత్రము పొరపాటు.

అమెరికా సంయుక్త రాష్ట్రముల వైఖరి

జర్మనీ ఇతర దేశములను జయించుటకు ముందు వాటిని మెదట భయపెట్టినది. అమెరికా సంయుక్తరాష్ట్రముల విషయమునను అట్టి వైఖరి నవలంబించుటకు రాబిన్‌మూరును ముంచుట ఉపక్రమణిక యేమోఅని మేము పరిశీలించుచు అప్రమత్తతో మెలగుట అత్యవసరము. అమెరికా సంయుక్త రాష్ట్రములతో తమ కెట్టి తగాదాయు లేదని జర్మను ప్రభుత్వాధికారులు పైకి చేయు ప్రకటనలను నమ్మి మోసపోరాదు. జర్మనీ చాలా వాగ్దానములను అవలీలగా భంగపరచినది. ఆస్ట్రియాను జయించిన తర్వాత, తనకు తక్కిన దేశములను జయించువాంఛలేదని జర్మనీ ప్రకటించెను. జర్మనీయొక్క సామ్రాజ్యతృష్ణ యింతవరకు చేకూరిన విజయములవల్ల చల్లారలేదనియు, క్రొత్తదేశములమీద కన్ను వేసి యున్నదనియు అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమునకు నమ్మకమైన సమాచారము తెలిసినది. ఈపరిస్థితులన్నిటిని గమనించి, రాబిన్‌మూరు నావ ముంచుటను వాటితో అనుసంధించి విచారించినచో, జర్మనీ అమెరికా సంయుక్త రాష్ట్రములపట్ల ఎట్టివిధానము అనుసరింపదలచినదో స్పష్టమగుచున్నది. రాబిన్‌మూరు ఉదంతము ఆ విధానమున కొక ఉదాహరణము. ఏ దేశము నాక్రమించుటకు వాంఛగలదో ఆ దేశమును హింసాకృత్యములచే భయపెట్టుట జర్మను తంత్రము.

జర్మనీ సముద్రాధిపత్య వాంఛ

సముద్రములపై తన అధికారముస్థాపించి, సముద్రములపై ఇతర దేశముల నావల రాకపోకలు తన యిష్టముమీద ఆధారపడునట్లు చేయుట జర్మనీ సంకల్పము. సముద్రాధిపత్య సంపాదనా కార్యక్రమములో బ్రిటనును జయించుట ముఖ్యమగు అంశము.

కలోను, డనెలు డార్పువెదాడి

రెండు బ్రిటిషువిమానములు కనబడుటలేదు

లండను, జూన్ 20:—

నిన్న (గురువారం) రాత్రి బ్రిటిషు బాంబర్లుకలోను, డనెలుడార్పులో పారిశ్రామిక స్థానములపై దాడిజరిపినవని విమాన మంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది. రెండుబ్రిటిషు విమానములు కనబడుటలేదు.

టర్కీ-జర్మనీ సంధిపై అంకారా వివరణ

(*)

సోవియటుతో సంబంధములు మారవు

విదేశసైన్యములను పోనీయను

సరజోన్లూ హామీ యిచ్చుట

టర్కీ-ఇటలీకి ఆర్థిక ఒడంబడిక వచ్చేవారం జరుగును

లండను, జూన్ 20:—

టర్కీ - జర్మనీ సంధిగురించి అంకారా రేడియో ఇవాళ వ్యాఖ్యజేయుచూ, లోపల శాంతి, అన్నిదేశాలలో శాంతంగా నుండుట అనునవి ఎల్లప్పుడును టర్కీ విధానానికి మూలసూత్రాలుగా నున్నవని తెలిపెను.

టర్కీ స్వాతంత్ర్యమునకు, స్వత్వమును ఎవరైనభంగంకలుగజేయయత్నిస్తే, ప్రతిఘటించుటకు టర్కీ నిశ్చయించుకొనియున్నదని వార్తాప్రసారకుడు తెలిపెను.

బ్రిటను ఈ సంధిని బాగా అర్థం చేసుకొనుటను టర్కీపత్రికలు మెచ్చుకొనుచున్నవి. "టర్కీకి గల చిక్కుస్థితిని బ్రిటను బాగా గ్రహించియున్నది", అని "ఉలూస్" పత్రిక అన్నది, అని అంకారా రేడియో తెలిపినది.

సోవియటుతో సంబంధములు మారవు

టర్కీ - జర్మనీ సంధికిన్నీ, టర్కీ - సోవియటు సంబంధములకున్నూ ఏ మాత్రం సంబంధంలేదు, అవి ఏ విధంగా మారవు అని పత్రికలు తెలిపిన సంగతిని అంకారా రేడియోలో తెలిపిరి.

సర జోన్లూ హామీయిచ్చుట

అంకారా, జూను 21:—

టర్కీ ద్వారాశ్శిదేశ సైన్యములు ఎప్పుడును పోనీయబడవు అని టర్కీ విదేశాంగమంత్రి సర జోన్లు బ్రిటిషురాయబారి సర్ నాచ్‌బుల్ హూగెస్సను గారికి హామీ యిచ్చెను. ఇతరత్రనున్న సైన్యాలకు టర్కీ ద్వారా ఆహార పదార్థములు పంపుహక్కును ఇచ్చుటకు టర్కీవారు నిర్మొగమాటంగా నిరాకరించినందున, ఈ సంధిగురించిన రాయబారములు కొన్నాళ్లు ఆగెనని తెలియుచున్నది.

ఇటలీ టర్కీ ఆర్థికఒడంబడికజరుగును

విచీ, జూను 20:—

ఇటలీకిన్నీ టర్కీకిన్నీ ముఖ్యమైన ఆర్థిక ఒడంబడిక వచ్చేవారం సంతకం చేయబడునని విచీవార్తాసంఘపు రోము విలేఖరి తెలుపుచున్నాడు.

పరస్పరస్థితి బాగా "అర్థంచేసుకొని, కలిసి పనిచేయవలెనన్నే" దృష్టితో ఇటలీ తిరిగి టర్కీతో సంబంధం ఏర్పరచుకొనదలచినదని రోములోని బొపాలోడి ఇటాలియాపత్రిక వ్రాసినది.

టర్కీ విద్యార్థులు లండనుకు బయలుదేరుట

అంకారా, జూన్ 20:—

టర్కీ మిలిటరీ అకాడెమీనుండి 20 మంది విద్యార్థులు ఒక అధికారివెంట లండనుకు నిన్నరాత్రి బయలుదేరిరి.

జర్మనువిమానం అనామూరువద్ద పడుట

సోమవారంనాడు అనామూరువద్ద ఒక జర్మనువిమానము పడినది. వైమానికులు విమానము నాశనముచేయ యత్నించిరి కాని ఒకరైతు ఆపెను. వారిని నిర్బంధమున నుంచిరి.

హాలిఫాక్సు ప్రభువు ఉపన్యాసము

ఇంగ్లాండు-అమెరికా కలిసి పోరాడవలెను

బోస్టను, జూన్ 20:—

అమెరికాలో బ్రిటిష్ రాయబారిగా నున్న హాలిఫాక్సు ప్రభువు అమెరికాలో బోస్టను నగరమందు వ్యాపారస్థుల సభలో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

మీరు మేము కలిస్తే హిట్లరును పట్టి బంధించగలము. ఆర్థికంగాను, రాజకీయంగాను మనము ఉభయులం కలిసితో డ్పాటుగా పనిచేయ్యాలి. హిట్లరును ఓడించి సర్వమానవ స్వాతంత్ర్యమునకును శాంతిసౌభాగ్యములకును ద్వారము తెరువగలము. మీవారిక్రామికసామర్థ్యము, మా నాకాబలము కలిసి చిట్టచివరకు విజయమును చేకూర్చగలవు.

మోటారు సైకిళ్లతో మరతుపాకులు



మోటారుసైకిళ్లలో మరతుపాకులను అమర్చి ఇంగ్లండులో సైనికుల కివ్వబడుచున్నవి. ఒకసైనికుడు ఇట్టి మోటారుసైకిలు నుపయోగించుటను ఈచిత్రము చూపుచున్నది.

లిబియాలో యథాస్థితి

(**)

560 మంది శత్రుసైనికులు ఖైదు చేయబడిరి

బ్రిటిషు, దక్షిణాఫ్రికా విమానచర్యలు

కెయిరో, జూన్ 20:—

లిబియా అబిసీనియా పరిస్థితిలో మార్పు లేదు.

యథాస్థితి

లిబియాలో చాలావరకు యథాపూర్వపు స్థితిగతులు స్థిరపడినవి. మిత్రమండలిసేనలు తొలిస్థావరములకు ఉపసంహరించిన వెంటనే ఒత్తిడి కలగజేయుటకు జర్మనులు ఏమీ ప్రయత్నం చేయుటలేదు. టాబ్రూకు, సోలుంప్రాంతములలో ఇపక దుమారములు లేకున్నవి

టాబ్రూకుకు వెళ్లిపోలేదు

టాబ్రూకునుండి దూకించబడిన జర్మను సేనలు ఇంకా సోలుంప్రాంతమునసేయున్నవి. మళ్లీ టాబ్రూకుకు వెళ్లేటట్లులేదు. బ్రిటిషు దాడివల్ల టాబ్రూకుపై ఒత్తిడి తగ్గినది. బ్రిటిషు, భారతీయ సైనికులు 560 మంది శత్రుసైనికులను (ఇందులో 210 మంది జర్మనులు) ఖైదు చేసి, స్వస్థానములలో పునస్థాపితమైనారు. ఈ స్థావరములను వారు గత మూడుమాసములుగా నిలబెట్టుకొనియున్నారు. ఇపక దుమారములవల్ల అన్నిచర్యలు ఆగిపోయినవి. విమానసంచలనంకూడ చాలాతగ్గినది.

బ్రిటిషు విమానచర్యలు

నిన్న (గురువారం) నాడు బ్రిటిషువిమానములు పడమటియెడారిలో అనేక శత్రులారీలను నాశనంచేసినవి. 18-19 రాత్రి బెఘూజీ హార్బరుపై దాడిలో హార్బరుభవనములు కూల్చబడినవి. జూన్ 16 న కనబడని ఇద్దరు దక్షిణఆఫ్రికా పైలట్లు తిరిగివచ్చి తమదళంలో చేరినారు. వారు నాలుగుశత్రువిమానములనుకూల్చిరి. గురువారం దాడులలో బ్రిటిషు విమానములు ఏవీనష్టంకాలేదు.

కెనడా తయారవుచున్నది

కెనడా వ్యాపారశాఖామంత్రి సందేశము

లండను, జూను 20:—

కెనడాప్రభుత్వపు వ్యాపారశాఖామంత్రి యగు జేమ్సు మాకినానుగారు ఇంగ్లాండులో నున్న కెనడా హైకమీషనరుకు యీ క్రింది రీతిగా ఒక తంతివార్త నంపిరి. కెనడా దేశము విజృంభించుచున్నది. మే నెలలో కెనడాదేశమునుండి 6610 లక్షల డాలరుల వరకు ఎగుమతి చేయబడెను. గత సంవత్సరం మే నెలలో కంటె 5 కోట్ల డాలరుల వరకు ఎక్కువ ఎగుమతి చేయబడినది. మోటారు ట్రక్కులు వగైరా సామానులే అధికంగా రవాణా చేయబడినవి. ఈ మోటార్లు బ్రిటిష్‌వారి విజయమునకుఎక్కువ అనుకూల సాధనములై అక్కడకు రాగల ప్రాంతాలకు పంపబడెను. ఆహారపదార్థములనుకూడా ఎక్కువగా పంపిస్తున్నాము. 100 లక్షల డాలర్లు కిమ్మతు మాంసం రవాణా చేయబడెను. ఇందులో అత్యధిక భాగం ఇంగ్లండుకు పంపబడెను. ఒకసంవత్సరం క్రిందటికంటె యీయేడు 2½ రెట్లు ఎక్కువ పంపితిమి.

రుమేనియాలో జర్మను సైన్యనివహము

(**)

ఫీల్డుమార్షలు లిస్టు స్థావరమేర్పరచుకొనెను

ప్రజలను శాంతంగా ఉండవలెనని అంటనెస్కూ విజ్ఞప్తి

రష్యా సరిహద్దున పట్టణం ఖాళీ చేయబడుట

లండను, జూన్ 20:—

రుమేనియాలోని జర్మనుసేనల సర్వసేనానియు, బాల్కను మెరుపు యుద్ధములలో హిట్లరు తరఫున యుద్ధనాయకుడుగ నుండినట్టియు, ఫీల్డుమార్షలులిస్టు, రుమేనియా రాజకుమారుడు నికలాస్‌యొక్క గ్రామీణ నివాసమైన స్నాగావుదగ్గర, బుకారెస్టుకు 15 మైళ్లదూరమున దట్టమైన అడవిలో, తన స్థావరమేర్పరచుకొన్నాడు, అని లండను రాజ్యతంత్ర వ్యవహారజ్ఞులద్వారా రాయిటరుకు తెలియుచున్నది.

జర్మనుసేనలు ఇంకా అసంఖ్యాకంగా రుమేనియాలోనికి వచ్చుచున్నవనియు, గలాట్జు, బ్రెయిలాప్రాంతమున విస్తారముగా పడక సామగ్రి చేర్చబడుచున్నదనిన్ని ఆ బృందములవారే అంటున్నారు.

బాసీపట్టణమును ఖాళీచేయుట

మాల్డేవియా ముఖ్యపట్టణమైన జాసీ, సోవియటు సరిహద్దుననున్న ఒక రుమేనియా పట్టణమును ఖాళీచేస్తున్నారు. కొత్తవర్గమువారు మేనియను సైనికులను చేరమని బుధవారం నాడు ఆజ్ఞాపించిరి.

సైనికగీతములు, దేశభక్తి పద్యములను దినమంతా రుమేనియా వైర్లెసులో పాడుతున్నారు. "జరుగనున్న నిశ్చిత సంఘటనల" గురించి పత్రికలు ప్రస్తావించుచున్నవి.

అంటనెస్కూ విజ్ఞప్తి

రుమేనియా ప్రజలు ఉద్రేకులైయున్న సంగతి అంటనెస్కూ సేనాని రేడియో విజ్ఞప్తివల్ల తెలుస్తున్నది. ఆ విజ్ఞప్తిని నేడు స్విస్సురేడియో తెలిపినది.

ప్రజలు శాంతంగా, ఆత్మనిగ్రహంతో నుండవలెనని విజ్ఞప్తిచేయుచూ, సకాలంలో అవసరమైన సమాధానములన్నీ ఇవ్వబడును అని అంటనెస్కూ చెప్పెను.

జర్మను విమాన కేంద్రీకరణ

లండను, జూన్ 21:—

ఇవాళ (శనివారం) వేకువన అంకారా నుండిరేడియోలో అమెరికా నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషను విలేఖరి 1 మార్టిన్ అగ్రాస్కి మాటాడుచూ గొప్ప జర్మను విమానబలము మాల్డేవియా, పోలెండు, స్లోవాకియాలో కేంద్రీకరింపబడియున్నది. ఇది ప్రాన్సుపై జర్మనులు దండెత్తుటకు ముందు జర్మనులు చేర్చి నన్ని విమానము లున్నవని నిపుణుల అభిప్రాయమని మంచి నమ్మకమైన నోటినుండి తెలిసినదని చెప్పెనాడు.

"భారతీయునకు బసయివ్వము"

ఇంగ్లండులో సర్ హరిసింగు గౌరుగారికి జరిగిన అమర్యాద

పార్లమెంటుసభలో ప్రశ్నలు-ప్రత్యుత్తరములు

లండను, జూన్ 19:—

సర్ హరిసింగుగారు సుప్రసిద్ధ భారతీయ ప్రముఖుడు. వార్తాప్రచారకుడు. వారిప్పుడు ఇంగ్లాండులోనున్నారు. ఇటీవల వీరు ఉన్న ఇంటిమీద బాంబుపడెను. అందువల్ల మరొకచోటనున్న ఒక హోటలులో తమకు బసయివ్వవలసినదిగా ఆ హోటలుకు వెళ్లి అడిగిరి. ఈహోటలులో విదేశీయులను చేర్చుకొనము అని జవాబుచెప్పి నిరాకరించిరి. వెంటనే హరిసింగుగారుగారు, ఆ హోటలు నిర్వాహకురాలికి ఆ విషయమై ఉత్తరం వ్రాసిరి. ఆమె కూడా ఏమి జవాబు వ్రాయలేదు.

ఈ విషయమై నేడు బ్రిటిష్ పార్లమెంటులో కామన్సుసభలో సర్ స్టాన్లీరీడ్ గారు యీ క్రింది రీతిగా ప్రశ్న వేసిరి.

జాతిభేదమును పురస్కరించుకొని ఒక సుప్రసిద్ధ భారతీయప్రముఖునకు బస యివ్వబడలేదను విషయములో ప్రభుత్వమువారు అట్టిపను లికముందు జరుగకుండా చర్య గైకొనెదరా?

ఇందుకు స్వదేశాంగ కార్యదర్శియగు మారిసనుగారిట్లు బదులు చెప్పిరి:—

ఆ హోటలుకు లైసెన్సులేదు. అది ప్రయివేటు హోటలు. కనుక ఆ హోటలు విషయములో నేనేమియు చర్య గైకొనజాలను. జాతిభేదమునే కారణముగా పురస్కరించుకొని ఆ బ్రిటిష్‌పౌరునకు బస నిరాకరింపబడియుండినయెడల, ఆ విషయమై యీ పార్లమెంటు సభవారందరు ఏకగ్రీవంగా అధిక్షేపింపగలరని నానమ్మకం.

వింటర్టను ప్రభువు

వింటర్టను ప్రభువు యీ విషయమై ఇట్లు చెప్పెను:—

సర్ హరిసింగుగౌరుగారికి జరిగిన అమర్యాదకు ఆయన మిత్రులందరును నేనుకూడా చాలా సంతాపమునుపొందుచున్నాము. అట్టి అక్రమమును దుర్నయమును చేసినవారి పేరులను హరిసింగుగౌరుగారు ప్రకటించవలెనని కోరుచున్నాను.

మారిసనుగారు రిట్లుచెప్పిరి. ఆవిషయమై నేను చాలా శ్రద్ధగా దరియాప్తులు చేసితిని. నేను ఏమైనా ప్రతిక్రియ చేయగల్గుదునేమో యని చూచితిని. ఏదైనా వ్యవహారచర్యను జరుపుటకు నాకు అవకాశము అధికారము ఉంటే తప్పకుండా చేస్తాను. వింటర్టనుగారు చెప్పిన విషయమును గూర్చికూడా ఆలోచిస్తాను.

రూటరు ప్రతినిధి సర్ హరిసింగు గౌరుగారిని కలిసికొని మాట్లాడగా గౌరుగారిట్లు చెప్పిరి.

మారిసనుగారు పార్లమెంటు సభలో చెప్పిన జవాబు తృప్తికరముగా లేదు— ఏప్రదేశమైనను అంతర్జాతీయ వివాద కారణమైనయెడల అట్టి ప్రదేశమును ప్రభుత్వము వారు మూసివేయవచ్చుననే అధికారము ఇంగ్లాండు దేశరక్షణచట్టమునం దొసంగబడియున్నది.

ఫోర్డుకంపెనీవారు

కార్మికసంఘంతో ఒడంబడిక

గరిష్ఠ ప్రమాణ వేతనములు కార్మికుల కివ్వబడును

వాషింగటను, జూన్ 20:—

అమెరికాలోని ఫోర్డుమోటారు కంపెనీవారు, మోటారుఫ్యాక్టరీల కార్మికసంఘముతో నొక ఖరారునామాను వ్రాసికొనిరి. కార్మికసంఘముతో ఖరారునామా వ్రాసికొనటకు ఫోర్డుకంపెనీవారి కిదియే మొదటి పర్యాయం. ఈ ఖరారునామావల్ల 1,20,000 మంది కార్మికులకు యీ పరతులు వర్తించును. కార్మికసంఘంతరఫున ఫిలిప్సు ముర్రే గారు సంతకముచేసిరి. ఫోర్డుకంపెనీ అధికారులు సంతకము చేసిరి.

ఈ కంట్రాక్టులోని పరతులు ఏవనగా:—

ఇతర మోటారు ఫ్యాక్టరీలలోను రబ్బరు ఫ్యాక్టరీలలోను ఉక్కు ఫ్యాక్టరీలలోను ఇవ్వబడే గరిష్ఠప్రమాణవేతనములను ఫోర్డు కంపెనీ వారుకూడా తమ కార్మికులకు ఇవ్వవలెను. వేతనముల హెచ్చింపు సజస్తు లేకుండ చేయవలెను.

కార్మికసంఘంవారితో తగాదా పూర్తిగా ఘయిసలు చేసికోవడమే ఉత్తమమని యెంచి మేము యిట్లు ఖరారునామా వ్రాసికొంటిమని ఫోర్డుకంపెనీ యజమానియైన హెన్రీఫోర్డుగారి కుమారుడగు ఎడ్సెలుఫోర్డుగారు ఒక ప్రకటన చేసిరి.

బేరాటుకు సమీపమున బ్రిటిషు సేనలు

(**)

విచీసేనలతో తలపడ సూచనలు

డమాస్కసువద్ద పోరాటము

లండను, జూన్ 20:—

కోస్తాలో బేరటువంకకు పోవుచున్న మిత్రమండలి సేనలపై దాడి జెయినీదగ్గర ఫ్రెంచివారు మరఫిరంగిసుండ్లు ప్రయోగించిరి. బేరటుకు డామర్ గ్రామము చాలా దగ్గరగా నున్నది. ఇచ్చటికి బ్రిటిషుసేనలు చేరుకొన్నవని ఒకవార్త వచ్చినది.

బ్రిటిషు సైనికప్రకటనలో ఇట్లు కలదు. "సిరియాలో మిత్రమండలి సేనలు కోస్తాలో ముందుకుపోవుచున్నవి. మెర్జ్ అయూములో ఇంకను తీవ్రమగు పోరాటము జరుగుచున్నదిగాని ఫలితము తెలియుటలేదు. డమాస్కసు దక్షిణ సరిహద్దూర్ద గొప్ప విచీసైన్యముతో స్వతంత్ర ఫ్రెంచి సైన్యము వెనుదీయకుండ పోరుచున్నది. డమాస్కసులో బ్రిటిషు సైనికులు భారతీయ సైనికులు కొన్ని క్రొత్త స్థలముల నాక్రమించిరి.

జర్మనీ బెదరింపజూచుచున్నది

వాషింగ్టను, జూన్ 20:—

రూజ్వెల్టుగారు రాబిన్‌మూరు అనుఅమెరికను నావను జర్మను జలాంతర్గామిముంచుటనుగురించి ఇట్లు తెలియజేయుచున్నారు-

"ఏ ప్రదేశములలో అమెరికాని సంయుక్త రాష్ట్రముల వర్తకము సాగిన, జర్మనీఉత్తుగడలు కొనసాగుటకు ఆటంక పేర్చడు నో ఆయా ప్రదేశములలో అమెరికా సంయుక్త రాష్ట్రముల వర్తకము సాగకుండ జేయుట జర్మనీ సంకల్పమై యున్నది. రాబిన్‌మూరును ముంచుటలో ఈ ఉద్దేశ్యమే ద్యోతకమగుచున్నది.

రూజువెల్టుగారి పత్రికా ప్రతినిధి సమావేశం

రద్దు చేయబడెను

వాషింగటను, జూను 20:—

నేడు శుక్రవారం నాడు పత్రికా ప్రతినిధులతో రూజువెల్టుగారు కలిసికొని మాట్లాడవలసియుండెను. కాని, యీ సమావేశము రద్దుచేయబడినది. కారణములు తెలియజేయబడలేదు.

బ్రిటనువై స్వల్ప విమానదాడి

లండను, జూన్ 20:—

గురువారంరాత్రి బ్రిటనుపై శత్రువిమాన దాడి స్వల్పంగానే ఉండెను. చాలా దూర ప్రదేశాలలో కొన్నిచోట్ల బాంబులువేయబడినవి. స్వల్పజననష్టం, కొంతనష్టం కలిగింది. రాత్రి ఒక శత్రుబాంబరు కూల్చబడెను అని విమానమంత్రివర్గంవారు ప్రకటించిరి.

మీ ఊపిరిలో సుర్వాసన ఉండిన ఆరోగ్యము సరిగా ఉండదు

ప్రతిదినము మీకాలేయమునుండి 2 పింటుల పైత్యరసము పేగులలోనికి ప్రవహించుచుండనిపక్షమున మలబద్ధను ఏర్పడును. అన్న ఆహారము సరిగా జీర్ణముకాక 28 అడుగుల పొడుగున్న పేగులలో క్రుళ్లుచుండును. ప్రతి 6 నిమిషములకు ఈ క్రుళ్లిన పదార్థములనుండి విషవాయువు శరీరమునకంతకు వ్యాపించుచుండును. అందుచే చిరాకుగాను, నిస్సత్తువగానుండి ఏపనిచేయలేకుండా ఉందుము. మన మిత్రులు మన నోటినుండి వెలువడుచుండు దుర్వాసనను గ్రహించుచుండుట మలబద్ధమును తొలగించుటకు అనుకూలించునని నోరుకడుగుకొనుటకు ఉపయోగించు లోషనులు ఇందులకు కొంచెముతోడ్పడును. కార్టర్స్ లిటిల్ లివర్ మాత్రలు నేటి పుడు వీటిలోనివి 2 పింటుల పైత్యరసము నిరాటంకముగా ప్రవహించుచుండును. మీరు ఉత్సాహవంతులగుదురు. కొనేటప్పుడు కార్టర్స్ లిటిల్ లివర్ మాత్రలనే అడిగి దానినే కొనుడు.

Carter 41

సర్జికల్ సామానులు

పెడికిరింసులు, టార్నిక్విట్లు, జెల్లోస్, యివాక్యుయేటర్లు, రబ్బరు బిరడాలు, పిచికారులు, బల్బులు మొదలయినవి.

మెకానికల్ సామానులు

వాషర్లు, వాల్వులు, రింగులు, ఇన్‌సర్షన్‌స్లాట్, సెంట్రిఫ్యూగల్ పెమప్లకు బుషర్లు, పడిపోత ప్రెస్సులకు వాషర్లు, రోలర్ కవరింగులు, ఫీల్ కవరింగులు, అన్నిపనులకు రబ్బరుపరికరములు కోరిన విధములుగా తయారుచేయబడును.

మోటారు రబ్బర్ పరికరములు

హారన్ బల్బులు, హోస్ పంపులు, వల్కనైజ్ చేయని రబ్బర్లు, ప్రతి బండికిని రబ్బరుపరికరములు మొదలైనవి తయారుచేయబడును.

సామాన్యమైనవి

రబ్బరు బంతులు, బూట్‌హీల్సు, సోల్సు, స్టాంపు పేకర్సు కాంపౌండు, టైప్‌రైటరు రోలర్లు, ఫీల్ మొదలైనవి.

వివరములకు వ్రాసి తెలిసికొనగ కోరెదము.

PIONEER RUBBER MILLS,
Sialkot City.

ఆంగ్ల ఆశాను లేక ఆంగ్లేయ బోధిని

5 వ కూర్పు, చిత్రపటములు గలవు. 870 పేజీలు. వెల రు. 2-0-0.

ఇది ఇంగ్లీషు నేర్చుకొనుటకు అభిలషించువారు ముఖ్యముగా కొనదగినది, తెలుగు తెలిసినవారు ఉపాధ్యాయులు లేక 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనుటకు ఇదియే గ్రంథము. ముందు రు 2/- పంపినవారికి తపాలుఛార్జీ ఇనాం.

ఇ. యం. గోపాలకృష్ణ కోన్,
289 ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

శ్రేష్ఠమైన
కాఫీ, కాఫీపొడరు, టీ & నువ్వులనూనె.

వివరములకు వ్రాయుడు:—
పతి కాఫీవర్క్సు, గుంతకల్

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

ఆంధ్రుల నాంధ్రులు ప్రోత్సహింపక మరెవరు?



నూతన విద్యుచ్ఛక్తి యంత్రముచే శాస్త్రోక్తపద్ధతిని శ్రేష్ఠమైన ముక్కుద్దములు తయారుచేసి ప్రజామోదము బడసిన రాధాబ్రదర్సు ఆంధ్రులు గాక మరెవరు?

RADHA BROS.
2/174 Broadway, MADRAS.

మహాఖండార్ధకలేహ్యం

అజీర్ణము పైత్యము వాంతులు మొ॥వాటిని హరించి శీఘ్రశక్తినికలిగించును. 15సం॥డబ్బి రు10 వి. పి. రు 0-7-0 పి. శి. వీ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా No 6

కొక్కోకము- 64 చిత్రపటములతో 202 పేజీలు గల పెద్దపుస్తకము ధర 1/- పోస్టు ఖర్చులు అ. 5. ఇందులో స్త్రీపురుష శృంగారరహస్యములు గలవు. మహారాజ బుక్ డిపో, 18, సీటు, సి. టి. మద్రాసు.

ప్రథమ భారతీయ నౌకానిర్మాణ పరిశ్రమ

విశాఖపట్నములో శంకుస్థాపన

రాజేంద్రప్రసాదుగారి గంభీరోపన్యాసము

ప్రభుత్వము వారి ప్రాతికూల్యమును వాల్చందు హీరాచంద్‌గారు ఖండించుట

ప్రారంభోత్సవం నేడుదయం వైభవంగా జరుగుట

(మా ప్రత్యేకవిలేఖరి)

విశాఖ, జూను 21:— ఆత్యంతఉత్సాహకరమగు పరిస్థితులలో ప్రకృతి శోభాయమానమగు తావునందు, పోర్టు ఒడ్డున వెనక కొండల మధ్య, నక్కగ అలంకరింపబడిన పందిరియందు సుమారు 3000 మంది సమక్షమున సింధియా స్టీము నావిగేషను కంపెనీవారి నౌకానిర్మాణశాల శంకుస్థాపనోత్సవమును బాబురాజేంద్రప్రసాదుగారు నేడు జరిపిరి. త్రివర్ణపతాకములు పచ్చతోరణములతో సభాశాలయంతయు అలంకరించబడెను. వందేమాతరం పాటలతో కార్యక్రమం ప్రారంభమయ్యెను.

వాల్చందు హీరాచందుగారు సన్మానపత్రము చదివిన పిమ్మట బాబురాజేంద్రప్రసాదుగారు ఉపన్యసించుటకు లేచినపుడు హర్షధ్వని చెలరేగెను. కార్యవిజయోరుచు అనేక సందేశములు వచ్చినవి. మహాత్మాగాంధి, సర్ పి. సి. రాయి, కరాచీమేయరు, పండిత కుంజ్రు, సర్ మీర్జా ఇస్మేలు, డా. అరండేలు, సర్ మహమ్మదుయూసూబు, సర్ మ. హబీబుల్లా, సేటు జమున్లాలు బజాజు, సర్ పురుషోత్తమదాసు తాకూరుదాసు, సర్ శటల్వాడు, సర్ విజయరాఘవాచారి, విశ్వనాథదాసు, నలినీరంజన సర్కారుగార్లు బర్మా ప్రధానియు సందేశములు పంపిరి.

ఇండియాలోని వివిధప్రాంతముల నుండి వ్యాపారసంస్థల పెద్దలు వచ్చుచున్నారు. నేడు శంకుస్థాపనోత్సవము శాస్త్రయుక్తంగా మంత్రాలతో జరిగెను. వందలకొలది బ్రాహ్మణులువచ్చి పాల్గొనిరి. సింధియాకంపెనీ డైరెక్టరులందరు వచ్చిరి.

నేడుదయం ముందుగ డైరెక్టరులకు పత్రికాప్రతినిధులను కంపెనీ యజమానులు, కార్మికులు గారంకట్టే చోటు తీసుకపోయి చూపించిరి. చుట్టుపచ్చని కొండలమధ్యనున్న లోయలో మనోహరముగ నున్న విశాలప్రదేశమునందు చిన్న మెరక పై సింధియా కంపెనీవారి పతాకము ఎగురవేయబడెను. ఒకయువక ఇంజనీరు అంతా బోధపరచి చెప్పెను. 6000 నుండి 18000 టన్నుల స్టీమరులు కట్టుటకు అవకాశముండును. ప్రాజక్టంతా ఒకకోటి యనుమతి. 3000 కూలీలు అప్పుడే పనిచేయుచున్నారు. హిందూసంపాదకులగు శ్రీ. శ్రీనివాసన్, సౌర్య, సి. ఆర్, శ్రీనివాసనుగారు, ఆచార్య కృపాలిని గారు నేడు మధ్యాహ్నం మియిలులో వస్తున్నారు.

నేడుదయం రాజేంద్రప్రసాదుగారు విజయనగరం వెళ్లిరి. మధ్యాహ్నంలోగా రానున్నారు.

మహాత్ముని ఆశీర్వాదం

నౌకానిర్మాణశాల శంకుస్థాపనోత్సవము విజయంగోరుచు అనేక సందేశములు వస్తున్నవి. మహాత్మగాంధిగారు యీ దిగువరీతి వ్రాసిరి.

"మీ ఆహ్వానం అందింది. రాజేంద్రబాబు విశాఖపట్నం పోవుచున్నందున, నాదగ్గర నుండి వేరే సందేశం అవసరముండదు. అయినా కీ॥ శే॥ పూజ్య సర్దార్ గారికి నాకుగల స్నేహము ననుసరించి, మీరు నా ఆశీర్వాదమును కోరుచుండుట సహజం. మీకృషి జయప్రదమగుగాక, దేశమందరు అది లాభదాయకంగా నుండుగాక"

రవీంద్రుని సందేశం

డా॥ రవీంద్రనాథ ఠాగూరుగారు యీ దిగువ సందేశమంపిరి:—

"సింధియా కంపెనీవారి క్రొత్తయత్నము విని చాల సంతసించితిని. ఇండియాకు స్వయంగా స్టీమరులు కట్టుకునే కర్మాగారం ఏర్పడంగి, ఇండియా సంపదాభివృద్ధి స్వాతంత్ర్య సాధనకు మూలస్తంభాలు నిర్మిస్తున్నారు. మీ తలంపును కొనియాడుచు, మీ యత్నము విజయమును కోరుచున్నాను. భావితరములవారు నేటి ఉత్సవమును కృతజ్ఞులు గ నుండుగు. భారతీయులు స్వంత నౌకలలో స్వదేశ పతాకము ఎగురవేయుచు సముద్రయానం చేయు భాగ్యం అచిరకాలంలో లభించునని ఆశించుచున్నాను."

వాల్చందు హీరాచందుగారు స్వాగతోపన్యాసమునందిట్లు దలిపిరి:—

ఇండియాలో గొప్ప జాతీయసంస్థలలో ఒకటియైన సింధియా స్టీము నేవిగేషను కంపెనీవారి పక్షమునను నాపక్షమునను భారతజాతీయ ప్రధాన నాయకులలో ఒకరైన మీకు స్వాగత మొసగు భాగ్యము నాకు మళ్లీ కలిగినందుకు నేను చాలా గర్వపడుచున్నాను. మాకంపెనీవారిక్కడ నిర్మించవలసిన నౌకా నిర్మాణస్థానానికి పునాదిరాయిని వేయుటకు మీరు దయతో అంగీకరించినందున మేము మీకు మిక్కిలి కృతజ్ఞులముగా వున్నాము. ఇండియాలో యిప్పటివరకు ఒక్కనౌకానిర్మాణస్థానమున్నూ లేదు. ఇదే మొదటి నౌకానిర్మాణస్థానము.

జాతీయనాయకుల సహాయము

మాకంపెనీ భారత జాతీయ నౌకాసంఘాలలో ముఖ్యతమమైనది. మాకంపెనీకి దివరకు చాలా చిక్కులు కలిగాయి. ఇప్పుడు కూడా కలుగుతూనే వున్నాయి. ఇటుపైన కూడా కలుగుతాయనే తోస్తుంది. వీటినెదుర్కొనడంలో భారతస్వపరిపాలనం నిమిత్తం గత 50 యేళ్లనుంచిన్నీ సర్వశక్తులను వినియోగిస్తున్న భారతజాతీయ మహాసభకు ప్రాణానిలసదృశులైన మీవంటి జాతీయనాయకుల ఉత్తేజకరమైన ప్రోత్సాహం మాకు లభించడం గొప్ప అదృష్టమే.

మొదటి భారత ప్రయాణికులనౌక

1919 ఏప్రిలు 5 వ తేదీని భారత నౌకాచరిత్రలో మొదటిసారి విఖ్యాతులైన కొంతమంది భారత పుత్రులతోను పుత్రికలతోను ఒక భారతీయ ప్రయాణికుల నౌక బొంబాయి నుంచి ఇంగ్లాండుకు బయలుదేరింది.

భారత జాతీయవార ప్రారంభదినము

ఆ తేదీనే దేశమందంతటా జాతీయస్వాతంత్ర్యము నిమిత్తం జాతీయవారం కూడా ప్రారంభించబడెను. ఇది మిక్కిలి అపూర్వమైన అద్భుత సన్నివేశము. భారతమాత జీవత్కళ సాకారమూర్తి యనదగిన గాంధి మహాత్ముడు నాడు సింధియా కంపెనీ స్థాపకుడైన సేటునరోత్తమఠక్కర్‌జీగారివద్దకు వెళ్లి మాకంపెనీవారి ప్రయత్నము సఫలమయి మొదటి నౌక ఆ నాడే బయలుదేరినందుకు మాకంపెనీని సేటుజిని మనఃపూర్వకంగా ఆశీర్వదించాడు. మా కంపెనీ ఏర్పడినప్పటి నుంచి న్నీ భారతజాతీయ ప్రధాన నాయకుడైన గాంధి మహాత్ముడు మా కధికమైన ప్రోత్సాహము నిస్తూనే వున్నాడు. మహాత్ముని ఆశీర్వాద మహిమవల్ల మా కంపెనీకి దినదినాభివృద్ధి కలుగుతూ వుంది.

మా కంపెనీవారు గ్లాస్గోలో కట్టించిన రెండు స్టీమరులలోను మొదటి స్టీమరును 1927 లో స్వర్గీయ వి. జె. (విఠలభాయి) పటేలుగారు సముద్రంలో వదిలారు. రెండవ స్టీమరును 1929 లో స్వర్గీయ పండిత మోతీలాలుగారు సముద్రంలో వదిలారు. 1936 లో భూలాభాయి దేశాయిగారు మా కార్యాలయమైన సింధియా హౌసుకు పునాదిరాయిని వేశారు. 1938 లో భారతకాంగ్రెసు మహాసభాధ్యక్షుడుగావున్న పండిత జవహర్‌లాలు గారున్నూ భారతకాంగ్రెసు కార్యసంఘ సభ్యులున్నూ మేము ప్రయాణికుల నౌకలనిమిత్తం ప్రత్యేకంగా కట్టించిన ఎల్మ్ స్టీనాస్టీమరువీదికి 1938 జనవరిలో వచ్చి దానిని చూశారు. భారతజాతీయ పతాకాలతో భారతనౌకలు సముద్రమార్గాలనుండా దూరదేశాలకు రాకపోకలను సల్పడం యెప్పుడా? అని నేను చాలాఆతురతతో వున్నాను అని జవహర్‌లాలుగారు మా కప్పుడొక సందేశమునుకూడా పంపారు. 1938 డిశంబరులో సర్దార్ వల్లభాయిపటేలుగారు సింధియా హౌసును తెరిచారు. ఈరీతిగా భారతకాంగ్రెసు ప్రధాన నాయకులు మా కంపెనీ యేర్పడినప్పటినుంచిన్నీ మా ప్రయత్నాలన్నిటిలోను మనఃపూర్వకంగా పాల్గొంటూ మా కత్యధికమైన ప్రోత్సాహమును ధైర్యమును కలుగజేస్తున్నారు. వల్లభాయిగారు కూడా మాకు వక ముఖ్యమైన సందేశమును పంపారు.

జాతీయ సభ

భారతవాణిజ్య నౌకలు అన్ని సముద్రాల మీదను భారతదేశ సామగ్రులతో వాణిజ్య వ్యాపారముల నిమిత్తము సంచారము చేస్తూ వుండడానికి వాటికి స్వాతంత్ర్యమున్నూ అవకాశమున్నూ కలుగవలెను.

జాతీయసేవ చేయవలెనని మాకంపెనీవారు మనఃపూర్వకంగా కోరుతూనే వున్నారు.

రాజేంద్రప్రసాదుగారికి కృతజ్ఞత

ఈవారం అనగా 21-6-41వ తేదీ ఉదయమున భారతకాంగ్రెసు ప్రధాన నాయకులలో ఒకరైన డాక్టరు రాజేంద్రప్రసాదుగారు నౌకానిర్మాణ స్థానానికి పునాదిరాయిని వేశారు. ఇదిమాకంపెనీకి కలిగిన మరొక గొప్పఅదృష్టము. రాజేంద్రబాబుగారు కార్యశూరుడుగానికేవలంవాక్శూరుడుకాడు. దేశానికి ముఖ్యంగా దీపోద్ధరాష్ట్రానికి చేసిన చేస్తూవున్న సేవ అపారమైనది. రాజేంద్రబాబు పరోపకారనిరతుడు. గొప్ప స్వార్థత్యాగి, మిక్కిలి జాలిగుండెకలవాడు. ఈ ప్రయత్నమును ఆశీర్వదించవలసినదని నేనిప్పుడిసభలో రాజేంద్రప్రసాదుగారిని కోరుతున్నాను. ఈ సభకు వచ్చినవారి కందరికి నేను మనఃపూర్వకంగా స్వాగతమిస్తున్నాను

భారత ప్రాచీన నౌకావ్యాపార నిర్మూలనం

ప్రాచీనకాలంనుంచీ ఇండియాలో నౌకానిర్మాణం హెచ్చుగా జరుగుతూనేవుండేది. బ్రిటిషువారు ఇండియాలో అడుగుపెట్టాకనికి అనేక శతాబ్దాలకు పూర్వమే ఇండియాలో కట్టబడిన నౌకలు భారతదేశపు పరుకులను వాణిజ్యం నిమిత్తం విదేశాలకు తీసుకొని వెళుతూవుండేవి. ఆ నౌకలను నిర్మించిన వారిపైపుణ్యమును అన్ని దేశాలవారున్నుకూడా ప్రశంసించారు. బ్రిటిషువారు తమకు కావలసిన చాలా నౌకలను ఇండియాలోనే కట్టించుకొన్నారు. ఇండియాలో బ్రిటిషువారి అధికారం స్థిరపడిన తరువాత వారికి భారతీయనౌకలపట్ల యీర్ష్యభావం కలిగింది. ఇండియాదేశపు పరుకులతో ఇండియావాణిజ్య నౌకలందును నడుపరు రేవులలోకి విస్తారంగా వెళుతూ వుండడంవల్ల వారికి కన్నెర్రనయి భారతనౌకానిర్మాణవ్యాపారములను నిర్మూలించడానికి వారు దీక్షపూనారు.

డాక్టరు టెయిలరుగారి గ్రంథంలోని అంశాలు

19 వ శతాబ్దాయొక్క చరిత్రను వ్రాసిన విఖ్యాతుడైన డాక్టరు టెయిలరు ప్రాచీన నవీన భారతమనే పేరుగల గ్రంథమును వ్రాశారు. దానిలో భారతనౌకలను గురించి యీలాగు వ్రాశారు.

"ఇండియాలో భారతీయులచేత నిర్మించబడిన నౌకలు భారతదేశంలోని వస్తువులతో వాణిజ్య వ్యాపారాల నిమిత్తం లండనులేవుకు రాగానే వక శత్రుదేశంనుంచి యుద్ధనౌకలు అకస్మాత్తుగ యుద్ధానికివస్తే యెటువంటి సంక్షోభం కలుగుతుందో అటువంటి సంక్షోభం లండనులో గుత్తదారుల కందరికి కలిగింది. లండనులో నౌకలను నిర్మించేవారు గొప్ప ఆందోళనమును ప్రారంభించారు. భారతనౌకల పోటీవల్ల ఇంగ్లాండులో నౌకానిర్మాణానికి అపాయం వస్తుంది. ఈ పని చేసేవారి కుటుంబాలవారు తిండిలేక మాడిపోతారు.

వీరిలాగు ఆందోళనం చెయ్యడంవల్ల బ్రిటనులో అధికారులు ఇండియాలో కట్టబడిన నౌకలను బ్రిటిషు రిజస్టరులో నమోదుచేయడానికి వీల్లేదన్నారు. భారతనౌకలలో సామగ్రులు లండనుకు పంపదలచిన వర్తకులను అనేకవిధాల నిరుత్సాహపరిచారు. భారతీయులు నౌకలమీద యిండియానుంచి లండనుకు ప్రయాణం చేయడానికి తగిన శక్తిసామర్థ్యంవారికి వేదన్నారు.

గడియారోకమాట

1914 లో యూరపులో మొదటి యుద్ధం జరిగినప్పుడు మళ్లీ బ్రిటిషువారు భారతనావికుల శక్తిసామర్థ్యాలను అత్యధికంగా ప్రశంసించారు. కష్టాలను సహించే శక్తి వీరి కత్యధికంగా వుందన్నారు. ఈ యుద్ధంలోకూడా బ్రిటిషువారు భారతనావికులను అత్యధికంగా పొగడుతూనేవున్నారు.

ఇదంతా యిస్టుయిండియా కంపెనీవారి చలవ

27-1-1806 వ తేదీని ఈస్టుయిండియా కంపెనీ డైరెక్టరుల సంఘంవారు పార్లమెంటు ప్రభువుల సభవారికి వ్రాసినలేఖలో భారత నావికులను భారతీయుల నౌకావ్యాపారమును పూర్తిగా నిరసిస్తూ వ్రాశారు. ఈ రీతిగా భారత ప్రాచీనవాణిజ్యవ్యాపారం ఈస్టు ఇండియా కంపెనీవారి పుణ్యమా అని అంతరించిపోయింది. ఇప్పుడు మనం మళ్లీ యిక్కడ యీ పరిశ్రమను వృద్ధినొందించవలెను.

సింధియాకంపెనీవారి ప్రయత్నం

1919 లో సింధియాస్టీమునేవిగేషను కంపెనీ యేర్పడింది. మా నావికులను ఇండియాలోనే కట్టించవలెనని మేముప్పటినుంచీ ప్రయత్నం చేస్తూనేవున్నాము. భారతీయుల వల్లనే భారతనౌకలు ఇండియాలో నిర్మించబడవలెను. వాటికి భారతీయులే యజమానులుగాను నావికులుగాను వుండవలెను ఇండియాలో నౌకలను కట్టించుటకున్నూ మరామత్తు చేయుటకున్నూ తగినస్థానాలను యేర్పరచడమునుగురించి ఇంగ్లాండులో ప్రముఖులతో ఆలోచించడానికి స్వర్గీయ పేటు నరోత్తము రాజీగారు మున్నూ నేనున్నూ 1919 లో ఇంగ్లాండు వెళ్లాము. కర్మడ ప్రవీణుడైన స్నడ్డెనుగారు మాకు చాలా సహాయం చేశారు. అతనిని ఇండియాకు రావలసిందని కోరాము. 1921 లో కలకత్తావద్ద నౌకానిర్మాణానికి తగిన స్థానములు సంపాదించడానికి మేము నిశ్చయించాము. మా దురదృష్టంవల్ల స్నడ్డెనుగా రప్పుడే విమాన (ట్రాన్సుపోర్టు విమానం) వల్ల చనిపోయారు. ఆ సంవత్సరాలలో బ్రిటిషు యిండియాస్టీము నేవిగేషను కంపెనీవారి పోటీ చాలా అధికమయింది. వ్యాపారం చాలా తగ్గిపోయింది. అందువల్ల మా కంపెనీ యాలోచనలో సగం సంక్షోభపడిపోయింది. అందువల్ల 1933 వరకు మళ్లీ మేము ప్రయత్నించడానికి వీలులేకపోయింది.

స్థలంకోసం ప్రయత్నం

స్థలంకోసం మేము బొంబాయిలో ప్రయత్నించాము. అక్కడ స్థలందొరకలేదు. 1935లో కలకత్తాలో ప్రయత్నించాము. అప్పుడు సరియైన స్థలం కనబడలేదు. కలకత్తాలో కింగుజార్జి డాకువద్దనూ ప్రవీణుడొకస్థలమును 1937లో చూసి ఆమోదించాడు. కలకత్తాపోర్టుకమీషనరు ఆస్థలానికి విపరీతమైన అద్దెను కోరాడు. ఆరంభంలో సాలుకు 178 వేల రూపాయలు 30 యేళ్లకు సాలుకు 3లక్షల రూపాయలు రెటుంగా అతడుకోరాడు. 1939 డిశంబరులో ఇండియాప్రభుత్వము వాణిజ్యసభ్యునితో కలకత్తాలో దీనిని సరిచిచూట్లాడాను. యూరపులో మళ్లీ యుద్ధం ప్రారంభమయింది. చాలా స్టీమరులు ముంచివేతున్నాయి. కొత్తస్టీమరులను కట్టించవలసిన అవసరంఅధికమయింది గాని అధికారులు చురుకుగా పని చెయ్యలేదు. ఆరునెలలు వ్యర్థమైపోయాయి. కలకత్తాస్థలంమీద ఆశ వదులుకున్నాం.

విశాఖపట్నంలో స్థలం

1940 జూలైనెలలో నేను సిమ్లావెళ్లి అధికారులతో రాయిబారాలను జరిపాను. అందువల్ల యీస్థలం దొరికింది. విశాఖపట్టణం లేవును మూసివెయ్యాలనిదొరతనంవారాలోచిస్తున్నారు. దొరతనంవారు మాకు ప్రత్యేకపదుపాయమును చెయ్యలేదు. ఇక్కడ యీ నౌకానిర్మాణస్థానమును మేము కట్టించడంవల్ల యీలేవుకు అనేకవిధాలుగా ఆదాయం చాలా అధికమవుతుంది. సర్ అలెగ్జాండరు గిబ్సుకంపెనీవారి సలహామేము కోరాము. ఆకంపెనీ ప్రధానభాగస్వామి 1940 సెప్టెంబరులో ఇంగ్లాండునుంచి ఇండియానువచ్చి యీ స్థలమును సాకల్యంగా పరిశీలించి కొన్ని సూచనలను చేశాడు. మేము వెంటనేపనిని ప్రారంభించాము. 8-10 వేల టన్నులు గల 4 స్టీమరులను ఒక సంవత్సరంలో నిర్మించవచ్చును. కనీసం 2 స్టీమరులనైనా నిర్మించవలెనని మేము ఆలోచించాము. సర్ గిబ్సుకంపెనీవారి పరిశీలన కిందనే పనిఅంతా జరుగుతూవుంది. యిది పూర్తిఅయితే 6-10 వేల టన్నులుగల 16 స్టీమరులను వక సంవత్సరంలో కట్టించవచ్చును. దీనిలో 8-10 వేలమంది పనిచేస్తూవుంటారు. వారందరు నివసించడానికి దీనికి చేరువగావున్న మూడువందల యకరాలభూమిని తేరమాడుతున్నారు. 1941 సంవత్సరం ముగియలోగా దీనిని కొంటాము. దీనిలో నవీన పద్ధతిని శకలసౌకర్యాలతోను కూడిన ఇళ్లను కట్టిస్తాము.

దీనికి కావలసిన ఉక్కును, యంత్రాలను ఇంగ్లండునుంచి తెప్పించవలెనని మేమనుకున్నాము. ఆ మేరకానుంచి వీటిని తెప్పించవలసిందని ఇండియా దొరతనంవారు సలహాయిచ్చారు, మేము మా ప్రవీణులను అమెరికాకు పంపించాము. యుద్ధసన్నాహాలలో వకభాగంగా యిండియాలో వర్తకపు నౌకలను కట్టించడానికి ఇండియాదొరతనంవా రంగీకరించలేదు. యీరాయబారాలతో మరి 6 నెలలు గడిచిపోయాయి. అమెరికానుంచి యీసామానులు వస్తేగాని యీస్థలంలో నౌకలను కట్టించడానికి వీల్లేదు. దొరతనంవారు అనుమతివస్తే మేమిక్కడ కట్టించే స్టీమరులు నన్నిటిని యుద్ధం ముగిసేవరకు న్యాయమైన మరతులమీద దొరతనంవారి స్వాధీనంలో వుంచుతామని మేము దొరతనంవారికి తెలియజేసినా వారంగీకరించలేదు. అందువల్ల ఇంగ్లాండునుంచి యంత్రాలు వుక్కుపోవలరులు మొదలైన వేవీరావు. బ్రిటను దేశంలోనుంచి ఒకనౌకా నిర్మాణస్థానములోని అన్ని భాగాలును పూర్తిగా స్టీమరులమీద ఇండియాకు తెప్పించి వాటిని విశాఖపట్టణంలో అమర్చవలెనని కూడా మేము ఆలోచించాము. అదికూడా కొనసాగలేదు. ఇండియా దొరతనంవారు బ్రిటను దొరతనంవారికి మనఃపూర్వకంగా వ్రాస్తేగాని యిది జరగదు.

చాలానౌకలు వెంటనేకావాలి

యుద్ధంతీవ్రంగా జరుగుతూవుంది. చాలానౌకలు వెంటనే కావాలని అన్ని దేశాలవారున్నూ కోరుతున్నారు. సైనికులను ఆయుధసామగ్రులను ఇతర సామగ్రులను తీసుకొనివెళ్లడానికిన్నీ వర్తకపు సరుకులు యెగుమతి దిగుమతులు నిమిత్తమును చాలా స్టీమరులు వెంటనేకావాలి. చాలా స్టీమరులు మునిగిపోతున్నాయి. చాలా స్టీమరులు చెడిపోయాయి. కొన్ని స్టీమరులను ఇతర దేశాలవారు వశపరుచుకున్నారు. గనక అన్ని అధినివేశాలలోను ఇండియాలోను కూడా స్టీమరులను హెచ్చుగా నిర్మించవలెనని బ్రిటిషు నౌకామంత్రిగావుండిరోనాల్డు క్రాసుగారు అప్పుడు ప్రకటించారు. ఇండియాలో స్టీమరులను ముఖ్యంగా కట్టించవలెనని నిరడు అడ్మిరలు హెర్బర్టు పెట్టు హెర్బర్టుగారుకూడా రేడియో వుపన్యాసంలో చెప్పారు. ఇండియా దొరతనంవారికి మాత్రము యీ పరిశ్రమ ముఖ్యమైనదిగా కాదనిపించింది. కెనడాలోను ఆస్ట్రేలియాలోను నౌకానిర్మాణం అత్యధికంగా జరుగుతూవుంది. బ్రిటను దేశానికి కావలసిన స్టీమరులను కూడా యీరెండు దేశాలలోను కట్టిస్తున్నారు. వర్తకనౌకలను కట్టించడానికి ఆస్ట్రేలియా దొరతనంవారు 60 లక్షల పౌనలను వ్యయపరుస్తారు. వారు 9000 టన్నుల వక స్టీమరును కట్టిస్తున్నారని యీ మధ్యనే రాయిటరు తంతివార్తవచ్చింది. బ్రిటిషు కామనువెల్తులోని దేశాలలో ఇండియాలోతప్ప తక్కిన అన్ని దేశాలలోను జాతీయప్రభుత్వాలున్నాయనక ఆ దేశాలన్నిటిలోను నౌకానిర్మాణం చురుకుగా జరుగుతూవుంది. ఇండియాదొరతనంవారి బైఖరి నా కత్యధికమైన విషాదమును కలిగిస్తూవుంది.

అమెరికాలధ్యక్షుడు రూజువెల్టుగారి హెచ్చరిక

"బ్రిటనులో అన్ని నౌకానిర్మాణస్థానాలలోను వక నెలలో ఎన్ని నౌకలను నిర్మించగలుగుతున్నారో వాటికి మూడు రెట్లు హెచ్చుగా నాజీలు వర్తక నౌకలను ముంచేస్తున్నారు. అమెరికాలోను బ్రిటనులోను కలిసి యిప్పుడు తయారవుతూవున్న స్టీమరులకు రెట్టింపుస్టీమరులను నాజీలు ముంచేస్తున్నారు" అని అమెరికా అధ్యక్షుడు రూజువెల్టువారి మధ్యనే స్పష్టంగా చెప్పారు.

"ఇప్పుడు ఇండియాలో స్టీమరులను కట్టడం ప్రారంభిస్తే అవి 3, 4 యేళ్ళకు పూర్తికావు. అంతవరకు యుద్ధం జరుగుతుందనతో చదువుగనక ఇండియా దొరతనంవారు యిండియాలో వాణిజ్య నౌకల నిర్మాణమునకు ప్రోత్సాహపరచదలంచుకోలేదు. అని ఇండియా ప్రభుత్వం వాణిజ్య సభ్యుడు సర్ రామస్వామి మొదలయ్యారుగా రన్నారు. దొరతనంవా రనవసరంగా ఆలస్యం చేశారు. ఇప్పుడేయి నా వారు మనఃపూర్వకంగా మాకు సహాయంచేస్తే 1942 డిశంబరు నెలాఖరులోగానే చాలా స్టీమరులు తయారవుతాయని నేను నొక్కివక్కాణించేస్తున్నాను. మేము కోరినవెంటనే దొరతనంవారుసహాయంచేసినట్టయితే యింకా చాలముందుగానే నౌకలుతయారైవుండును

అసాధ్యములైన షరతులు

ఇండియాలోను ఇంగ్లాండులోను మేము చాలా ప్రయత్నం చేసినందున కొన్ని యంత్రములకున్నూ కొంత వుక్కుకున్నూ మాకు "ప్రథమ హక్కును" (ప్రయారిటీ) దొరతనంవారిచ్చారు. ఈ నౌకాశ్రయం నిమిత్తం దొరతనంవారు ప్రత్యేక ప్రథమ హక్కుల నిస్తారని మీరు భావించకూడదు" అని అధికారులు మాకు స్పష్టంగా తెలియజేశారు. దొరతనంవా రసాధ్యములైన షరతులను కోరుతున్నారు.

ఇతరదేశాలలో నౌకల నిర్మాణం

లోగాలకు తగిన నౌకలను యుద్ధపాముఖ్యత గల నౌకలను నిర్మించడానికి 1926-1938 సంవత్సరాలమధ్య ఇటలీలో 6,250,000 పౌనలను వ్యయపరిచారు.

1928-1936 ల మధ్య ఫ్రాన్సులో 4640 లక్షల పౌనలను వ్యయపరచారు. 1935-36 లో హాలండు (నెదర్లాండ్సు)లో 15,15,000 పౌనలనువ్యయపరచారు. 1937లో 21 నాట్సు వేగమును 26000 టన్నుల బరువునుగల పెద్ద డిలక్సు ప్రయాణీకుల స్టీమరులను కట్టించడానికి జపానువారు 283 లక్షల యెన్నులను వ్యయపరిచారు. 1929 తరువాత నౌకానిర్మాణ నిమిత్తం జపానువారు 650 వేల పౌను

(12 వ పేజీ చూడుడు)

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

"లోగడ తెలియపరచిన వీధులలో నీ నిమాలకుగాని, ఇతరులకుగాని, ఉద్దేశింపబడిన భవనములు, స్టాండింగు కమిటీవారి ప్రత్యేక అనుమతి లేకుండ ఉపయోగింపబడవనీదని ప్రజలకు తెలుపుచు 1919 సిటీ మునిసిపల్ ఆక్టు 4 సెక్షన్ 281 (1) (సి) కింద కాన్సిలువారిచే 16-7-1940 తేదీ జారీ చేయబడిన నోటీసు, సదరు ఆక్టుయొక్క సెక్షన్ 281 (3) ప్రకారము, స్టాండింగు కమిటీవారిచే (వౌక్ స్టాండింగు అండ్ యిం ప్రూమెంట్సు) 1941 సం॥ మే 9 వ తేదీ జరిగిన సమావేశమునందు ఖాయపరచబడిన మరియు సదరు ప్రకటన యీ తేదీనుండి అమలులోనికి వచ్చునని యు ప్రజలకు యిదుమూలముగా తెలియపరచనమైనది. 16-7-1940 తేదీ నోటిఫికేషనునందు సదరు సంపబడి స్టాండింగు కమిటీవారిచే ఖాయపరచబడిన వీధులజాబితా దిగువ చూపబడినది.

రోడ్లు - వీధుల పేర్లు

1. బ్రాడ్వే — చివరివరకు
2. వైనాబజార్‌రోడ్డు ,,
3. నార్టుపోర్‌రోడ్డు ,,
4. మెరీనారోడ్డు
5. తిరువత్తియూర్ హైరోడ్డు (ధర్మరాజ కోవిల వీధి జంక్షనుమంచి టోల్‌గేట్ వరకుగల భాగము తప్ప)
6. ఎస్‌ప్లనేడ్‌రోడ్డు
7. ట్రిప్లికేన్ హైరోడ్డు
8. బార్బర్సులిజ్జిరోడ్డు
9. పైక్రాఫ్ట్సురోడ్డు
10. జనరల్ పాటర్సురోడ్డు
11. ఐస్‌హౌస్‌రోడ్డు
12. కచ్చేరీరోడ్డు
13. పీటర్సురోడ్డు
14. సుంగంబాకం హైరోడ్డు
15. ఎగ్మూర్ హైరోడ్డు
16. పాన్‌థియన్‌రోడ్డు
17. హారిస్‌రోడ్డు
18. పెరియయ్యరోడ్డు
19. తాతాముత్తియ్యప్పన్ వీధి
20. సెంట్ జేవియర్ వీధి
21. మింటు వీధి
22. గోవిందప్పనాయకన్ వీధి
23. తంబిచెట్టి వీధి
24. లింగచెట్టి వీధి
25. మూర్‌స్ట్రీట్
26. అంగప్పనాయకన్ వీధి
27. సెకండ్‌లైన్ బీచ్
28. గాంధీ ఇర్విన్ రోడ్
29. పోలీసు కమీషనర్సు ఆఫీసు రోడ్డు
30. లాంగ్స్ గార్డెన్‌రోడ్డు
31. మౌంట్రెస్‌రోడ్డు
32. ఎల్డామ్సురోడ్డు
33. పురసవాకం హైరోడ్డు
34. కందప్పమొదలి హైరోడ్డు
35. గంగాధీశ్వరకోయిల్ వీధి
36. శాంథోం హైరోడ్డు
37. మణిగారాసత్రం రోడ్డు
38. గొల్లవార్ అగ్రహారం వీధి
39. రాయపురం చర్చి చుట్టుచున్న నాల్గు మాధ చర్చి రోడ్లు
40. మైలాపూరు, ట్రిప్లికేనులలో టాంక్ స్క్వేర్ చుట్టునున్న నాల్గువీధులు.
41. సూర్యనారాయణచెట్టి వీధి (కుప్పం వీధి మొదలుకొని వీధి ఉత్తరపు కొనవరకు తప్ప)
42. అయ్యామొదలి వీధి
43. స్వామినాయకన్ వీధి
44. అష్టభుజం రోడ్డు
45.

ఆరోగ్యమే జీవితసౌఖ్యము

స్త్రీలు ఆరోగ్యముగాను అందముగాను ఉండవలెనంటే వారికి ఏవిధమయిన అబ్బురములు రాకూడదు.

అరుణ అనేకమంది స్త్రీల ఆరోగ్యమును పొంది, సౌందర్యమును కలిగి జీవితి ఆనందమును అనుభవించుటకు తోడుపడుచున్నది.

అరుణ

గర్భాశయ రోగములకు ఉత్తమ ఔషధము.

అన్ని మందుల షాపులలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

మెసర్సు అమర్ చంద్ శోభాచంద్, మద్రాసు.

సహజ సౌందర్యము

'కామినియా నూనె' ప్రతిరోజూ వాడుట వల్ల వేలకొలది స్త్రీలు తమ కేశ సౌందర్యాన్ని పెంపొందించుకుంటున్నారు. ఆ నూనె వెంట్రుకలు బాగా పెరిగి మెదడుకు చలవచేయును.

కామినియా నూనె (రిజిస్టర్డు)

సీసా 1-కి రూ 1/- 3 సీసాలకు రూ 2/10- వి. పి. ఛార్జీలు వేరే. ఉచితమైన మోస్తరు సీసాకు యాడుకాన్ల బిళ్లలు పంపండి.

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)

ప్రాచ్యదేశ విశిష్టతగల చక్కని సువాసన ద్రవ్యము. చాల సమ్మోహనము. ఎంతకాలమైనా వాసనపోకుండ నుండును.

½ ఔన్సు రూ 1/4- ఒక డ్రాము అ॥ 12/- వి. పి. ఛార్జీలు వేరే.

సువాసనగల కార్డు 1 అణా. ఉచితమైన మోస్తరునకు 2 అణాల బిళ్లలు పంపండి.

సోల్ యేజెంట్లు:

ANGLO-INDIAN DRUG & CHEMICAL CO., BOMBAY. 2.

BCM

మాంటిల్సు

కదిలించుడు! పొడుచుడు! ఊదుడు! పనిచేయుడు! అయినప్పటికి, అది పెడిపోదు.

బి. పి. ఎం. 934

బి.సి.ఎం. జూనియర్

ఈ రెండు రకములలో చేయబడు శ్రేష్ఠమైన B. C. M. మాంటిల్సునే కొని తృప్తిపొందుడు. తయారుచేయువారు:

బెంగుళూరు కెమికల్

మల్లేశ్వరం - బెంగుళూరు.

జార్జిటౌను కోర్టు:

కమ్యునిష్టు కుట్ర కేసు

ముద్దాయిల తరఫు వాదము ముగింపబడెను

(శ్రీ వి. హనుమంతరావుగారి ఎదుట)

కెన్నెత్ పురి, జూన్ 20:—

విద్వేషకరపత్రములు కలిగియుండిరనియు-కమ్యునిజమును ప్రచారము చేయుటకు కుట్ర చేసిరనియు నేరము మోపబడిన శ్రీ మోహన్ కుమార మంగళం మరి ఆగ్రహించెను ఆపాదింపబడిన కేసు నిన్న మధ్యాహ్నము విచారణకు వచ్చినపుడు ముద్దాయిలతరఫు వాదము ముగింపబడెను.

శ్రీ మోహన్ కుమారమంగళం తాను బొంబాయిలో దిగి మద్రాసు చేరినప్పటినుండి తాను విదేశకమ్యునిస్టుల రాయబారిగ వర్తించుచుంటిననని ప్రాసిక్యూషనువారు చెప్పిరేగాని ఋజువుచేయలేక పోయిరని కుమారమంగళం తన చర్యను సమర్థించుచు దలచిన వ్రాతమూలకముగ దాఖలుచేసుకొనవచ్చునని మేజస్ట్రేటు చెప్పిరి. శ్రీ మోహన్ కుమారమంగళం విద్యార్థి సంఘములన్న కమ్యూనిష్టుసంస్థగ ప్రాసిక్యూటింగ్ ఇన్స్పెక్టరు తెలుచుచుండెననియు, విద్యార్థులుతమ స్వకహారములను తాము దిద్దుకొనవలెననియు విద్యార్థులలో హెచ్చుమంది కమ్యునిష్టులను తయారు చేయవలెననియు యత్నింపవచ్చుననియు, వారికి న్యాయమైన సౌకర్యములు చేకూర్చునపుడు సమ్మె చేయుమనుట అపరాధము గాదనియు, స్వతంత్ర విహారులై వదలవలసిన విద్యార్థులు నెహ్రూవంటి నాయకుల అరెస్టు సందర్భమున అసమ్మతి తెలుపుటకు సమ్మెలు చేయుట అవసరమనియు ఇట్లు చేయుమని నచో కమ్యునిష్టుల తప్పుగాదనిరి.

ఇక రష్యా ఏజంట్లయు తామని ప్రాసిక్యూషనువారు మోపిన నేరము ఓపదగని దనియు నిరాధారమైన దనియు, భారత కార్మిక కర్షకకోర్కెలకై నే ఇది ఉత్పన్నమాయెననియు, అట్టి సంపర్కమున రష్యాలో గాలి యెటువీచుచున్నదో చూచి ఇటవాటినుండి పాఠము నేర్చుకొనుట దోషముగాదని ముద్దాయి తెలిపెను.

కమ్యునిష్టు ఇంటర్నేషనల్ యొక్క ఒక అంగము భారత కమ్యునిష్టు పార్టీ గాదాయని మేజస్ట్రేటు అడిగిరి.

కమ్యునిష్టు ఇంటర్నేషనల్‌కు యునైటెడ్ స్టేట్సు ఆఫ్ సోవియట్ రష్యాకు వ్యత్యాసమున్నదని వ్యాఖ్యాన సహితముగ చెప్పిరి.

ఇక కొన్ని పుస్తకములు కలిగియుంటిమని ప్రాసిక్యూషను తెలిపిన దానికి జ్ఞాపిపాసగలవారు ఇతరదేశములందలి ఆర్థిక, రాజకీయ సమస్యలను, తత్వరిశీలనలను, తత్ఫలితములను గమనింపగోరుట అపరాధము గాదని యు, రష్యాలో నేడిపుడు ఒక 'మహాపరిశీలన' జరుగుచున్నదని చర్చిల్ ప్రధానియే నుడివియుండెననియు, రాజకీయ సేవకులుగ తామా పరిశీలనను గమనింపసమకట్టితిమనియు, అందువల్ల భారతరక్షణ నిబంధనలక్రిందకువచ్చు నేరమేమియు తాము చేయలేదనిరి.

అయిదవ ముద్దాయి శ్రీ పి. రామమూర్తి వాదమును సాగించుచు, ఇందు దాఖలుచేయబడిన పత్రము లనంతములగుటవలన వాటిని చూచుటకుగాని, తగిన సమాధానము చెలుపుటకు గాని వ్యవధి లేకపోయెననియు, ఇక ప్రభుత్వము పుస్తకములను సంగతులు తెలియకుండ ప్రాహిబిట్సు నిషేధించుట తమ అధికారమును దుర్వినియోగపరచుటయే అనియు, బ్రిటిషు సామ్రాజ్యతత్వము అన్నను ఆదేశధనాధిపతులపాలనకు తాము వ్యతిరేకులమనియు అంతియగాని బ్రిటిషు ప్రభుత్వమునని గాదనియు తాను చేసినదేమియు నేరము కాదనియు చెప్పెను.

7 వ ముద్దాయి తరఫున శ్రీ ఎస్. సూర్యప్రకాశరావుగారు వాదన సాగించుచు ముద్దాయిలు భారత కమ్యునిష్టుపార్టీకి చెందినవారని ప్రాసిక్యూషనువారు వారు ఋజువు చేయలేకపోయిరనియు కరపత్రములు కలిగియున్నంత మాత్రమున కుట్రనేరము గాదనియు, పినల్‌కోడ్ క్రిందవారిని శిక్షించుటకు సాక్ష్యముగానక దొడ్డిద్రోవను అనగా భారతరక్షణ నిబంధనల శరణం ప్రాసిక్యూషనువారు జొరవలసి వచ్చెననిరి.

కుట్ర 1939 డిసెంబరు 1940 డిసెంబరు మధ్య జరిగెనని చెప్పబడుచున్నది గాని తత్పూర్వము ముద్దాయిల వర్తనమును గూర్చి తీర్పువరకు సాక్ష్యము చెప్పుచుండెనుగాని ఆ కాలమున వారి చర్యల నాక్షేపించుటకు తగిన సాక్ష్యము లేకుండెననియు ఇక పోలీసు అధికారుల సాక్ష్యమే కోర్టువారి ఎదుటనున్నదనియు, ఫలాని ఫలాని వారు ఫలాని కాగితములు కలిగియుండిరని నైనవెలుపబడలేదనియు ఇకకుట్ర ఏమియో తెలియరాదనియు చెప్పిరి.

1939 డిసెంబరు పూర్వము ముద్దాయిల వర్తనలు గూడా సాక్ష్యాధారము లగుననియు కమ్యునిష్టు ఇంటర్నేషనల్ తోవీరికి సంబంధ మున్నదంటిమిగాని రష్యా ఏజంట్లని ముద్దాయిలను తామనలేదనియు, ముద్దాయిలపై నేర మాపాదించుటకు తగిన కారణ మున్నదని ప్రాసిక్యూటింగ్ ఇన్స్పెక్టరు తెలిపెను.

ఏ రేడియోడాక్యుమెంటుల నాధారము చేసుకొని నేర మాపాదింతురో మేజస్ట్రేటు సెలవిప్పించవలసినదని ముద్దాయిలు కోరిరి. దానిపై ఉత్తర్వు నిచ్చెదమనుచు నేడు ఛార్జిఫ్రేము చేయబడునని మేజస్ట్రేటు చెప్పిరి.

అంతటితో నాటికి విచారణ ముగిసెను.

కుంభకోణం సభ

హూలానా బియాబానీ ప్రకటన

మద్రాసు, జూన్ 16:—

కుంభకోణం దక్షిణ భారత ముస్లీముల పాకిస్థాన్ వ్యతిరేక సభకు హాజరైనట్లియు, కర్నూలు వాస్తవ్యులును అయిన హూలానా బియాబానీగా క్రింది ప్రకటన గావించుచున్నారు:—

దక్షిణాదిని నేనుచేసిన సంచారము అసంఘటనలు సౌహార్దయమునకు హత్తుకపోయినవి. సభకువచ్చిన అనేకమంది జాతీయపరులైన ముస్లీములతో కలసి ముచ్చటింప అవకాశము చిక్కినది.

నేను సందర్శించినవారందరు, అజ్ఞాతులైననూ, పాకిస్థానమువలన వచ్చు ప్రయోజనముకన్న ప్రమాదము మెండని తలంచుచున్నారు.

దేశములో ఐకమత్యము అత్యంతము అవశ్యకమైనతరి ముస్లింలీగు పాకిస్థాన ప్రమాదప్రచారములో పడిపోవుట దురదృష్టము. ఎవ్వరుగాని ముస్లీంలను భారతదేశమునుండి త్రోసివేయలేరని ప్రజలకు నచ్చజెప్పవలెను. భారతదేశమును ముస్లీంలు తమ స్వంతనివాసముగ చేసుకొనిరి. భారతదేశముపై విదేశీయులగు ముస్లీం లెవరైన దాడిచేయ నుంకించినను దేశరక్షణపై ప్రాణధనముల నర్పింప ముస్లీం ప్రజలు సంసిద్ధులు. మన ఇంటిలో మనము స్వతంత్రముగ తిరుగు హక్కు మనకు లేదనగలవారెవరు.?

హూలానా బదీదుల్లా సింధీవంటి మన నాయకులు వక్రమార్గముల పట్టకుండ మనల నుద్ధరింపనున్నారు. వారి అడుగుజాడలపోయిన మనకెట్టి ముప్పును వాటిల్లదు. సింధీగారు 20 ఏండ్లు భారతదేశము త్రొక్కని షేధింపబడి, పాశ్చాత్యదేశములందును, ముస్లీం దేశములందును విశేషముగ సంచార మొనర్చి వచ్చిన వ్యక్తి గత సంగ్రామమునందు మాట్లాలో నిర్బంధింపబడెను. "షేకుల్‌హిల్" హూలానా మహమ్మదుల్ హసన్ గారి నిజప్రతినిధి. గొప్ప మతప్రచారకులు. రాజకీయవేత్త. దక్షిణ భారత ముస్లింలువారు చెప్పినటుల నడచుకొన ప్రార్థన.

దారిద్ర్యమువల్ల స్త్రీహత్య, శిశుహత్య

హంతకులకు ఉరిశిక్ష

కలకత్తా, జూను 19:—

కలకత్తాలో లలితచంద్రదత్తుఅనే బెంగాలీ యువకుడు కొంతమంది ధనవంతులయిన్లలో వారిబిడ్డలకు పాఠాలు (ట్యూషను) చెప్పి జీవిస్తూవుండేవాడు. అతనికి ఆట్యూషనులు పోయాయి. అతనికి భార్యయున్న 6 నెలల యీడుగల కొడుకున్నవున్నాడు. అతడు దారిద్ర్యమువల్ల భార్యను కొమారుని చంపేశాడని అతనిమీద కేసుచేశారు. ఆలిపూరు జిల్లాజడ్జి అతనికి ఉరిశిక్షవేశాడు. (ఆ.ప్రె.)

బెంగుళూరు సైన్సు ఇన్స్టిట్యూట్

విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

ఉదకమండలము, జూన్ 19—

మద్రాసు ప్రభుత్వమువారు బెంగుళూరు సైన్సు ఇన్స్టిట్యూట్‌లో విద్య నభ్యసించుటకు ఈ క్రింది వారలకు- మాసమునకు 45 రూ॥ చొ॥ న స్కాలర్ షిప్ లిచ్చెదరు—

పి. పి. క్రిష్ణన్ (బి. ఎస్. సి) ఫ్యూర్ అండ్ అప్లయిడ్ కెమిస్ట్రీ మూడేండ్లపాటు.

పత్రతిరిరావు (బి. ఎస్. సి.బయోకెమిస్ట్రీ మూడేండ్లు). శివరామకృష్ణన్ (ఎం. ఎస్.సి. మూడేండ్లు). కె. రామకృష్ణన్ (బి. ఎస్.సి. రెండేండ్లు). జె. ఎస్. వర్షీసు (బి. ఎ.). ఎల్‌క్ట్రికల్ టెక్నాలజీ (మూడేండ్లు) ఎస్. రాఘవన్ (బి. ఎస్. సి. మూడేండ్లు)

(స్వ. వి.)

కడుపు సహాయ కార్యములు

(౫)

బళ్లారి, అనంతపురంజిల్లాల నేతవనివారికి

మద్రాసు ప్రభుత్వప్రకటన

మదరాసుప్రభుత్వం రిలెన్యూబోర్డువారు 1937-38 కరవుకాలమునందు బళ్లారి అనంతపూరు జిల్లాలలో నేతపనివాండ్రకు చేసిన సహాయముగూర్చి ఒక ప్రకటన గావించిరి.

అనంతపురంజిల్లాలో ఉరవకొండపురమునందు నేతపనివారు సుమారు 2200 ఉండిరి. చవుక మిల్లువస్త్రములచే మార్కెటు నిండిపోవుటచేతను, పంటలు చెడుటచేతను వారికి పనిలేక, సుమారు నూరుమందిబయటగ్రామాలకుపోయి, మిగిలినవారు పస్తుపైస్తుకొనుచుండిరి. ప్రభుత్వంవారు 1938 జూన్ 22 వ తేదీన సహాయకార్యస్థానం స్థాపించి నేతకు పరకుపప్లయిచేసి, వారు నేసిన వస్త్రాలుకొనుటకుప్రారంభించిరి. అప్రకారం ఉరవకొండ, ధర్మపురం, కొత్తపల్లి మరి కొన్నిగ్రామముల నేత పనివారిలో 100 కి 72 మంది యీసహాయమును బడసిరి. వారి కుటుంబాలకు ఉచిత భోజనం పెట్టలేదు. కాని, చిల్లరడబ్బులు యిచ్చిరి. ఆ కేంద్రం 1938 డిశంబరులో మూసివేయబడింది. రూ 33,337 ఖర్చయింది. అందు 23,657 వస్త్రముల విక్రయంద్వారా వచ్చింది. వెరసి రూ 9680 మాత్రం ఖర్చయింది. దినానికి ఒక పనివానికి 0-1-4 చొ॥న ముట్టినవి.

బళ్లారిజిల్లాలో యమ్మిగనూరు, గుడికలు, నందవరము, నాగలదిన్నె గ్రామములందు పంటలుపోయి నేతపనివాండ్ర వృత్తి చెడింది, యమ్మనగిరిలో నాగలదిన్నెలోను రెండుకేంద్రములు స్థాపించబడెను. ఇచట ఉరవకొండలోవలెనే పని సాగించబడెను. యమ్మనగిరిలో 557 కుటుంబాలకు, రెండవదానిలో 197 కుటుంబాలకు సహాయమొసంగబడెను. ఖర్చు రూ 35631. అందు రూ 28679 చీరల విక్రయంవల్ల వచ్చింది. వెరసి ఖర్చు రూ 6,952. ఒక పనివానికి దినమునకు 9½ దమ్మిడీల సహాయం చేయబడెను.

ఈ కేంద్రములందు అనుభవము నుబట్టి, సహాయకార్యముల పద్ధతి మార్చి, ఫ్లైషట్లు ఇచ్చి, క్రొత్తరకం అంచులువేయించే ఏర్పాటు చేసినచో వస్త్రములు విక్రయించుటసులభంగానుండునని రిలెన్యూ బోర్డువారు సూచించిరి. ప్రభుత్వంవారంగీకరించిరి. కరవుపనులందు తయారయే వస్త్రాలు సులభంగా విక్రయించదగినవిగా నుండవలెనని అంగీకరించిరి. ఈ క్రొత్తసహాయ పద్ధతిని ప్రభుత్వమువారు మెచ్చుకొనిరి. కఱవునియమావళి ప్రకారం ఈవిధంగా నేతపనులు చేయించి సహాయం చేయడానికి ఇదియే మొదలు.

బ్రిటిషు ప్రధాని నూతన కార్య విధానము

(౫౫)

ఆంతరంగిక యుద్ధమండలిని ఏర్పాటుచేసికోవలెను

లండను పైమ్సుపత్రిక హెచ్చరిక

లండను, జూన్ 19:—

బ్రిటిష్ ప్రధాని ప్రతి చిల్లరవ్యవహార విషయములలోను తానే ప్రసక్తికలుగచేసికొని కార్యములను నిర్వహించుటవల్ల యుద్ధవ్యవహారములు సమర్థముగా సాగుటలేదు. కనుక, బ్రిటిషుప్రధాని చాలా ముఖ్యమయిన ప్రధాన యుద్ధతంత్రములను గూర్చి మాత్రమే ఆలోచించుచుండవలెను అందుకొరకై ఒక ఆంతరంగిక సచివమండలిని ఏర్పాటుచేసికోవలెను. ఈ సచివమండలిలో కొలది మంది మాత్రమే చేరియుండవలెను. ఈచిన్న సమరమంత్రివర్గంతో చర్చిల్లుగారు యుద్ధసంబంధమైన ముఖ్యవ్యవహారములను మాత్రమే చర్చించుచుండి నిర్ణయించుచుండవలెను. అని లండను 'పైమ్సు' పత్రిక హెచ్చరిస్తూ ఒక సంపాదకీయ వ్యాసమును వ్రాసినది. లండను పైమ్సుపత్రిక వ్రాసిన అభిప్రాయము చాలామంది ప్రముఖులకు కలదు. కనుక ఆ విషయమై చర్చిల్లుగారు శ్రద్ధవహించి కొన్ని క్రొత్త యేర్పాటులను తమ మంత్రివర్గపు వ్యవహారవిధానములో చేసికొనదలంచియున్నారు.

అందువల్ల బ్రిటిష్ ప్రధానిని యుద్ధవిషయములగూర్చి పార్లమెంటుసభ్యులు ఎక్కువగా ఒత్తిడిచేసి అడుగవలెననే ఉద్దేశంతోలేరు. కాని నేడు పార్లమెంటుసభలో అడిగిన ప్రశ్నలు, మామూలు విమర్శనాదోరణికి సంబంధించినవేగాని చర్చిలుగారి పద్ధతిని ఖండించుట కొరకు కాదు.

పార్లమెంటు సభవారుకూడా యుద్ధవ్యవహారశాఖలను కట్టుదిట్టముచేయవలెననే ఉద్దేశములో నున్నారు. నాకారాదారి విషయమై త్వరలోనే క్రొత్త కట్టుదిట్టములు చేయబడును. దాని తర్వాత ప్రచురణశాఖ

రూజ్వెల్టుకు డాక్టరు బిరుదము

ఆక్సఫర్డు విశ్వవిద్యాలయ ప్రదానము

అమెరికాలో హాలిఫాక్సు ప్రభువు సమర్పించెను

పోరాడి చస్తాము, లొంగిపోము అని రూజ్వెల్టు ప్రకటన

కేంబ్రిడ్జి (మసాచూసెట్సు అమెరికా), జూన్ 19:—

ఇంగ్లాండులోని ఆక్సఫర్డు విశ్వవిద్యాలయంవారు అధ్యక్షు రూజ్వెల్టుకు డాక్టర్ ఆఫ్‌సివిల్‌లాస్ బిరుదము నిచ్చిరి.

"మేము స్వాతంత్ర్యమునకే జన్మించినాము. స్వాతంత్ర్యము నిలబెట్టుటకు యుద్ధం చేయ సిద్ధంగా నున్నాము. పోరాడుచూ చస్తాముగాని లొంగి బ్రదకగోరము." అని అధ్యక్షు రూజ్వెల్టు తనజవాబు సందేశంలో తెలిపెను.

ఈ బిరుదప్రదానము హార్వార్డు పట్టప్రదానోత్సవమున ప్రత్యేక సమావేశములో నేడు జరిగెను. అమెరికాలో బ్రిటిషు రాయబారియు, ఆక్సఫర్డు విశ్వవిద్యాలయ ఛాన్సెలరును అయిన హాలిఫాక్సు ప్రభువు ఆ బిరుదమును రూజ్వెల్టు ప్రతినిధికి సమర్పించెను. హాలిఫాక్సుప్రభువు హార్వార్డు విశ్వవిద్యాలయంవారు డాక్టర్ ఆఫ్ లాస్ బిరుదమును సమర్పించిరి.

వాషింగ్టనులో అధికార కార్యనిమగ్నుడైనందున అధ్యక్షు రూజ్వెల్టుస్వయంగారాలేకపోయెను. వారి మిలిటరీ అంగరక్షకుడు బ్రిగేడియర్ జెనరలు ఎడ్విన్ వాట్సన్‌గారు వారి ప్రతినిధిగా వచ్చిరి.

ఆక్సఫర్డు విశ్వ విద్యాలయ పట్టప్రదానోత్సవము ఏ ఒకటి రెండు పర్యాయములే ఆక్సఫర్డు భవనముల వెలుపల జరిగినది. ఛాన్సెలరు మును పెప్పుడు అలాంటి సమయమున అధ్యక్షులవహించినది లేదు.

హాలిఫాక్సు ప్రభువు ఛాన్సెలరుగా నల్లబంగారు దుస్తులు ధరించెను. ఆక్సఫర్డు విశ్వవిద్యాలయ సభ్యులు 40 మంది హార్వార్డులో ఆ సమయమున హాజరయిరి. నలుగురు ప్రతినిధులు వచ్చిరి. సర్ ఆర్థర్ సాల్టరు అందులో ఒకడు. తంతు ఆక్సఫర్డులో జరుగుదానివలె సాధ్యమైనంతవరకు జరిగెను.

